పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు

12న వీర హనుమాన్ విజయ యాత్ర

హనుమకొండ చౌరస్తా, మార్చి 28 : విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా 12వ తేదీన వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందూ పరిషత్ వరంగల్ మహానగర అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు, బజరంగ్‌దళ్ సంయోజక్ కొల్లూరు ఆదిత్యసాయి తెలిపారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. ర్యాలీ ప్రారంభంలో పదివేల మందితో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందన్నారు. సాయంత్రం 3.30 గంటలకు రంగశాయిపేట, మహంకాళీ దేవాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై హనుమకొండ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయం వద్ద సమావేశం అనంతరం హనుమాన్ హారతితో ముగుస్తుందన్నారు. వరంగల్ విభాగ్ సహ కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్‌కుమార్, హనుమకొండ ప్రఖండ అధ్యక్షుడు పెల్లి సునంద్, కాజీపేట ప్రఖండ అధ్యక్షుడు గన్ను రామానుజన్, శ్రీకాంత్ సుతారి, సాయి పాల్గొన్నారు.

హిందూ విజయ యాత్రను విజయవంతం చేయాలి..

వరంగల్ : హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి రోజు నిర్వహించే హిందూ విజయ యాత్రను విజయవంతం చేయాలని సేవా సమితి అధ్యక్షుడు నాగపూరి వెంకటేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం భద్రకాళీ దేవస్థానం ఆవరణలో విజయ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆలయ ప్రధాన అర్చకుడు శేషు ఆవిష్కరించారు. విజయ యాత్ర కడిపికొండ బ్రిడ్జి నుంచి ప్రారంభమై కాజీపేట, సుబేదారి, హనుమకొండ చౌరస్తా, పోచమ్మమైదాన్ మీదుగా వరంగల్ దుర్గేశ్వరాలయం వరకు సాగుతుందని తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, హిందూ సేవా సమితి సభ్యులు వెంకట్‌రెడ్డి, క్రాంతి, నిఖిల్ పాల్గొన్నారు.

ధాన్యంలో తాలు లేకుండా చూసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో నారాయణ

పరకాల, మార్చి 28 : వరి కోతల సమయంలో ధాన్యంలో తాలు లేకుండా చూసుకోవాలని ఆర్డీవో నారాయణ అన్నారు. పట్టణంలోని రైతు వేదిక భవనంలో రైతులు, హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పూర్తిగా కోత దశకు వచ్చిన తర్వానే కోయాలని, కోత సమయంలో మిషన్ బ్లోయర్లను ఆన్ చేసి ఆర్‌పీఎం 18 ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఏడీఏ రవీందర్, ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

సొసైటీని వాణిజ్య బ్యాంకులకు దీటుగా తీర్చిదిద్దుతాం

మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు, మార్చి 28 : నందనం సొసైటీని వాణిజ్య బ్యాంకుల దీటుగా తీర్చిదిద్దుతామని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. మండలంలోని సొసైటీ కార్యాలయంలో 53వ మహాజన సభ జరిగింది. సొసైటీ సీఈవో కోతి సంపత్ సొసైటీ ఆర్థిక లావాదేవీలను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం మార్నేని మాట్లాడారు. సహకారం సంఘాల్లో వ్యవసాయ రుణాలే కాకుండా బ్యాంకుల్లో అందించే అన్ని రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. డిపాజిట్లపై ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం రూరల్ మార్ట్ ద్వారా ఆదాయం రూ.5 లక్షలు, ఫెర్టిలైజర్ దుకాణాల ద్వారా రూ.8 లక్షలు, ఇతర వ్యాపారాల ద్వారా సొసైటీకి రూ.8 లక్షల వరకు ఆదాయం వచ్చిందని తెలిపారు. సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, ఎలేంద్ర, రామచంద్రం, యేసోబు, సంపత్‌రావు, కుమార్, బాబు పాల్గొన్నారు.

నార్కోటిక్స్ పోలీసు స్టేషన్ తనిఖీ

సుబేదారి, మార్చి 28 : ములుగు రోడ్డులోని నార్కోటిక్స్ పోలీసు స్టేషన్‌ను ఆ విభాగం ఎస్పీ రూపేశ్ శుక్రవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, గంజాయి అక్రమ రవాణా నియంత్రణ చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. డీఎస్పీ సైదులు, ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I **KOMPELLI NIHARIKA** (New Name) Resident of H.No: 3-142, Bayyaram (V &Mdl) Mahabububad Dist-507211, Telangana. T.G. Have changed my name from **PAKHALA NIHARIKA D/o RAVI W/o KOMPELLI BHARATH,** to **KOMPELLI NIHARIKA** for all purposes.

CHANGE OF NAME

I, **MADDELA JAYAPRAKASH**, S/o. **MADDELA SHANKAR RAO**, Aged 45 years, , R/o. H.No. 2-8-14, GMR Amrit, Flat No. 101, Waddepally, Hanamkonda Mandal, Hanumkonda Dist. My son name Changed from **MADDELA ROHAN** S/o **MADDELA JAYAPRAKASH** to **MADDELA THAMAN** S/o **MADDELA JAYAPRAKASH.** for all purposes.

CHANGE OF NAME

★I, **MANCHANA RANI** W/o **MANCHANA CHANDRAKANTH,**(OLD NAME) R/o H.no.8-9-174, OPP:Jubliee Society Apartments. Station Road Warangal, PolavariStreet, Warangal, Dist: Warangal Urban, Telangana : 506002, have changed my name as **MANCHANA SWARUPA RANI** W/O **MANCHANA CHANDRAKANTH** (NEW NAME) for all purposes.

NTW-17545

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

సర్వర్ డౌన్.. సేవలు బంద్

సమయానికి సర్టిఫికెట్లు అందక దరఖాస్తుదారుల ఇబ్బందులు

కాజీపేట/హనుమకొండ, మార్చి 28 : కాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో సర్వర్ డౌన్‌తో సర్టిఫికెట్లకు దరఖాస్తులు చేసుకున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సబ్సిడీ రుణాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. ఈ పథకానికి దరఖాస్తు సమయం దగ్గర పడుతుండడం, ఒక్కసారిగా వేల దరఖాస్తులు రావడంతో మీ సేవ సర్వర్ స్లో కావడంతో సర్టిఫికెట్ల జారీకి ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రతిరోజు దాదాపు రెండు వందలకు పైగా మంది దరఖాస్తులు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. వచ్చిన కుల, ఆదాయ దరఖాస్తులను పరిశీలించి వెంటనే సర్టిఫికెట్లు ఇచ్చేలా రెవెన్యూ సిబ్బంది పని చేస్తున్నారని కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు బావ్‌సింగ్, శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. మూడు, నాలుగు రోజులుగా మీ సేవ సర్వర్ స్లోగా ఉండడంతో సర్టిఫికెట్ల జారీకి సమయం పడుతున్నదని, దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు.

కాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం నిలీక్షిస్తున్న దరఖాస్తుదారులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఐనవోలు/ఆత్మకూరు, మార్చి 28 : మండలంలోని పెరుమాండ్ల గూడెంలో బీఆర్ఎస్ వర్ధన్నపేట మండలాధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి మామ రాజయ్య గురువారం మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం మృతదేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు, మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జడ్పీటీసీ భిక్షపతి, మాజీ సర్పంచులు దుప్పెల్లి కొమురయ్య, కవాటి స్వామి పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు మండలంలోని పెంచికల్‌పేట గ్రామానికి చెందిన కోరె సాంబయ్య, నీరుకుళ్ల గ్రామానికి చెందిన వేల్పుల సాంబలక్ష్మి, మల్కపేట గ్రామానికి చెందిన బొజ్జ ఐలయ్య మృతి చెందారు. వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

మహిళా శిక్షణ కేంద్రం పనులను పరిశీలిస్తున్న డీఆర్డీవో మేన శ్రీను

దామెర, మార్చి 28 : ల్యాదెళ్ల శివారులోని ఎస్సారెస్పీ భవనాలను డీఆర్డీవో శ్రీను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ భవనాల్లో మహిళలకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. భవనాలకు మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్, కుట్టుశిక్షణ, ఎంబ్రాయిడరీ, బుట్టల తయారీలో మహిళలకు శిక్షణ ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. అనంతరం ల్యాదెళ్లలోని నర్సరీ, పశువుల షెడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం జాన్సీ, ఏపీవో శారద, జీపీ కార్యదర్శి శివశంకర్, ఎఫ్ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షకు అనుమతివ్వండి

మడికొండ, మార్చి 28 : మడికొండ చెత్త డంపింగ్‌యార్డు తొలగింపు కోసం మడికొండ, రాంపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శాంతియుతంగా చేపట్టనున్న రిలే నిరాహార దీక్షకు అనుమతివ్వాలని కోరుతూ డంపింగ్‌యార్డు తరలింపు అడ్‌హక్ కమిటీ సభ్యులు శుక్రవారం మడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని, రాత్రి వేళల్లో పొగతో శ్వాస ఆడపోవడం, చర్మ వ్యాధులు, ఆకస్మిక మరణాలు సంభవిస్తున్నందున సమస్య పరిష్కారం కోసం మూడు రోజులు చేపట్టే నిరసనకు అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, తొటిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దువ్వ నవీన్, గడ్డం మహేందర్, పొనగోటి వెంకట్‌రావు, పెండ్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కుడాలో ఐదుగురు రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు

వరంగల్, మార్చి 28 : ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కాకతీయ పట్టణాభివృద్ధి శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురిని ప్రభుత్వం తొలగించింది. 2020 మార్చిలో తహసీల్దార్‌గా రిటైర్డ్ అయిన సత్యనారాయణ రావు అదే ఏడాది జూన్‌లో కుడాలో ఎస్టేట్ అధికారిగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగంలో చేరారు. డీఈగా 2016లో ఉద్యోగ విరమణ చేసిన సుధాకర్ 2017లో డీఈగా కుడాలో చేరారు. 2014లో ఏవోగా రిటైర్డ్ అయిన స్వామి 2015లో కుడాలో ఏవోగా చేరారు. 2017లో డీఈగా ఉద్యోగ విరమణ చేసిన శశిధర్ 2023లో లీగల్ అధికారిగా కుడాలో చేరారు. ఏఈగా 2016లో రిటైర్డ్ అయిన రాజమౌళి నెల రోజుల్లోనే కాంట్రాక్ట్ ఏఈగా కుడాలో చేరారు. 2016లో జూనియర్ అసిస్టెంట్‌గా రిటైర్డ్ అయిన సత్యనారాయణ రెండు నెలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగంలో చేరారు. వీరిని ప్రభుత్వం తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యేల హాజరు

కాజీపేట/ఆత్మకూరు, మార్చి 28 : పట్టణంలోని ఫ్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, బియాబానీ దర్గా పీఠాధికారి ఖుస్రూషాఫా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తహసీల్దార్ బావ్‌సింగ్ పాల్గొన్నారు. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలోని పద్మావతి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరయ్యారు.

మల్లికార్జున స్వామి హుండీ ఆదాయం రూ.14లక్షలు

వేలేరు, మార్చి 28 : మల్లికుదుర్ల శ్రీ గట్టు మల్లికార్జున స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని అధికారులు శుక్రవారం లెక్కించారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో లెక్కించగా, హుండీ ఆదాయం రూ.2,88,738, వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ.12,01,145.. మొత్తం రూ.14,89,883 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. అర్చకుడు మహేష్‌శర్మ, సిబ్బంది సాంబరాజు, ఒగ్గు పూజారులు సాంబరాజు, మల్లేశ్, రాజుకుమార్ పాల్గొన్నారు.

తండ్రి చనిపోయిన దుఃఖంలో పరీక్ష రాసిన కొడుకు

పదోతరగతి పరీక్ష రాసి బయటకు వచ్చిన రోహిత్

కమలాపూర్, మార్చి 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ముత్తినేని రోహిత్ తండ్రి చనిపోయిన దుఃఖంలోనూ పరీక్ష రాశాడు. ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుంటూరుపల్లికి చెందిన రోహిత్ కమలాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. తండ్రి వెంకట్రావు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి చనిపోయిన దుఃఖంలోనూ రోహిత్ మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన భౌతిక శాస్త్రం పరీక్షకు హాజరయ్యాడు.

చైతన్య వర్సిటీలో ఆకట్టుకున్న 'ఫ్లాష్‌మాబ్'

19 ఫ్లాష్‌మాబ్‌లో పాల్గొన్న విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 28 : హనుమకొండ కిషన్‌పుర లోని చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో విద్యార్థుల ఫ్లాష్‌మాబ్ అందరినీ ఆకట్టుకుంది. రంగురంగుల వేషధారణలతో విద్యార్థులు పాటలకు నృత్యం చేస్తూ అలరించారు. చైతన్య యూనివర్సిటీ ఆవరణలో డీజే, ఫోక్ సాంగ్స్‌కు స్టెప్పులేశారు. యూనివర్సిటీ కులపతి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల మానసికోల్లాసానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. రిజిస్ట్రార్ రవీందర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాంబాబు పాల్గొన్నారు.

కేయూ బడ్జెట్‌పై ఈసీ సమావేశం

హనుమకొండ చౌరస్తా, మార్చి 28 : కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(ఈసీ)లో బడ్జెట్‌పై చర్చించారు. శుక్రవారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లో జరిగిన ఈసీ సమావేశంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణా, హయ్యర్ ఎడ్యుయేషన్ సెక్రటరీ శ్రీదేవసేనతో పాటు కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రాంచంద్రం, పాలకమండలి సభ్యులు సురేశ్‌లాల్, అనితారెడ్డి, సుదర్శన్, చిర్ర రాజు, సుకుమారి, రమ పాల్గొన్నారు. కేయూ బడ్జెట్‌పై చర్చించి, ఖర్చుల వివరాలను ఆమోదించినట్లు సమాచారం. పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు లెక్చరర్లుగా మార్చాలని చర్చించినప్పటికీ ఈసీ ఒప్పుకోలేదు.

రిజిస్ట్రేషన్ శాఖలో ఇద్దరు బదిలీ

హనుమకొండ, మార్చి 28 : వడ్డేపల్లి వంద ఫీట్ల రోడ్డులోని రిజిస్ట్రేషన్ ఆఫీసులో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ అసిస్టెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని బదిలీ చేస్తూ జిల్లా రిజిస్ట్రార్ ఫణీందర్ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సాయి కిరణ్‌ను పరకాల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు, జూనియర్ అసిస్టెంట్ ఉమను జనగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ చేసినట్లు ఫణీందర్ తెలిపారు.

న్యాయ పోరాటం చేస్తాం..

ఏకశిలా పార్కులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

హనుమకొండ, మార్చి 28 : వారసత్వంగా వస్తున్న భూమికి రక్షణ కల్పించుకొనేందుకు న్యాయ పోరాటం చేస్తానని రజింత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి బాలసముద్రంలోని ఏకశిలా పార్కులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన హసన్‌పర్తి మండలం రెడ్డిపురం గ్రామ శివారులో ఎకరం భూమిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అనుచరులు కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ భూమి విషయంలో తగాదాలుండగా కోర్టును ఆశ్రయించామని, మా అమ్మ టేకులమ్మ, నా పేరున తీర్పు ఇచ్చిందన్నారు. అయితే, ప్రభుత్వం మారిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే అనుచరులు భూమిపై కన్నేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇదే విషయంలో కేయూ పోలీస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే సీఐ పట్టించుకోకుండా తమ కుటుంబ సభ్యులపై కేసులు పెడతామని, రౌడీషీట్ తెరుస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారసత్వ భూమిని కాపాడుకొనేందుకు అవసరమైతే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను కలిసేందుకు కూడా సిద్ధమేనన్నారు.

సీపీఐ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రాములు

రాములు

ఎల్కతుర్తి, మార్చి 28 : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన ఉట్కూరి రాములు సీపీఐ అనుబంధ ఏఐకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర రైతు మహాసభల్లో రాములును రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతికి రాములు కృతజ్ఞతలు తెలిపారు.

పేద ముస్లింలకు సరుకుల పంపిణీ

హసన్‌పర్తి, మార్చి 28 : గ్రేటర్ ఒకటో డివిజన్ పరిధిలోని ముచ్చర్లలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి తల్లి పూలమ్మ జ్ఞాపకార్థం పేద ముస్లింలకు శుక్రవారం రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ముస్లిం నాయకులు బాబు, అజిత్, మహబూబ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు సూర ప్రమోద్, చిర్ర సుమన్, కుమార్, శ్రవణ్, శ్రీధర్, సతీశ్ పాల్గొన్నారు.

నీటి గోస.. తప్పని తిప్పలు

హనుమకొండ, మార్చి 28 : వేసవి ప్రారంభానికి ముందే నగర ప్రజలకు నీటి తిప్పలు తప్పడం లేదు. వరంగల్ నగరం 30వ డివిజన్ పరిధిలోని ఏషియన్ మాల్ సమీపంలో ఉన్న అంబేద్కర్‌నగర్, జితేందర్‌నగర్ వాసులకు నీటి ఇబ్బందులు రోజు రోజుకూ ఎక్కువవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ కాలనీలో సుమారు 150 నుంచి 160 వరకు కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆయా కాలనీలకు రోజు విడిచి రోజు వచ్చే మిషన్ భగీరథ నీళ్లు సరిపోవడం లేదు. ఈ క్రమంలో సాయంత్రం పూట ఒక ట్యాంకర్ నీరు వస్తుందని, అవి కూడా సరిపోవడం లేదని, రోడ్డుపై ఉండేవారు కూడా ట్యాంకర్ నీటిని వినియోగిస్తున్నారని అంటున్నారు. గత సంవత్సరం ఇలాంటి పరిస్థితులు లేవని, ఈ సంవత్సరమే సమస్య వచ్చిందన్నారు. ఇంకా మండే ఎండా కాలంలో ఎంత కష్టమవుతుందోనని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జీడబ్ల్యూఎంసీ అధికారులు దృష్టి సారించి ప్రతి రోజూ నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్‌నగర్, జితేందర్‌నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

ట్యాంకర్ వద్ద ఎగబడుతున్న ప్రజలు

హనుమకొండ ఏషియన్ మాల్ వద్ద ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న ప్రజలు

స్కూటీని ఢీకొన్న లారీ .. యువతి మృతి

కీర్తి(ఫైల్)

ఎల్కతుర్తి, మార్చి 28 : మండలంలోని శాంతినగర్ సమీపంలో జాతీయ రహదారిపై స్కూటీని వెనక నుంచి లారీ ఢీకొన్న ఘటనలో ఓ యువతి మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. హసన్‌పర్తికి చెందిన దాడి కీర్తి(22), భీమారానికి చెందిన చందన కోరమండల్ ఇంటర్నేషనల్ గ్రోమోర్ కంపెనీలో ఇటీవల డ్రోన్ పైలట్స్‌గా ఉద్యోగం సాధించారు. ఈ క్రమంలో శంకరపట్నం మండలం తాడికల్‌లో శుక్రవారం జరిగిన శిక్షణ తరగతులకు వెళ్లి స్కూటీపై వస్తున్నారు. ఈ క్రమంలో శాంతినగర్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న ఎన్‌హెచ్-563 పైనుంచి దిగి పాత రోడ్డుపైకి వస్తున్నారు. వీరి వెనకాలే వచ్చిన గుజరాత్‌కు చెందిన లారీ వేగంగా వచ్చి స్కూటీని ఢీకొన్నది. స్కూటీ వెనకాల కూర్చున్న కీర్తి రోడ్డుపై పడిపోగా, లారీ ఆమె పైనుంచి వెళ్లింది. దీంతో కీర్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కి సమాచారం అందించి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాగా, కీర్తి తండ్రి ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వరిస్తున్న రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డిపై కేసు

శ్రీరాంరెడ్డి

వరంగల్ చౌరస్తా, మార్చి 28 : క్రమశిక్షణకు మారుపేరు మా నాయకులు, కార్యకర్తలు అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకుల భూ లీలలు బయటపడుతున్నాయి. స్థానికేతరులు, వృద్ధులు, మహిళల పేర్లపై ఉన్న భూములను టార్గెట్ చేస్తూ కబ్జాలకు పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. బీజేపీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు, దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డిపై మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో భూ కబ్జా కేసు నమోదైంది. గౌతమీ నగర్‌కు చెందిన బాధితుడు, విశ్రాంత లెక్చరర్ రాజేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రేటర్ పరిధిలోని 11వ డివిజన్ దత్తాత్రేయ కాలనీలో 15-1-467/1 ఇంటిని ఆనుకొని 8161/2016 రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారంగా తనకు సంక్రమించిన 62 గజాల ఖాళీ స్థలం ఉన్నదని, ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతులు తీసుకొని ఇల్లు నిర్మించడం కోసం ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో శ్రీరాంరెడ్డి అడ్డుపడి ఎలాంటి ఆధారాలు చూపకుండా ఈ స్థలం తనదని, స్థలంలో నిర్మాణ పనులు చేపడితే చంపేస్తానని బెదిరించారన్నారు. దీనిపై మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా శ్రీరాంరెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాజీపేట/దామెర, మార్చి 28 : మధ్యప్రదేశ్ అంతర్రాష్ట్ర దొంగల గ్యాంగ్ పట్టణంలో సంచరిస్తున్నట్లు సమాచారం వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాజీపే, పరకాల రూర